13 సంవత్సరాల పాటు (1961లో నేను జూనియర్ ఇంజనీరునైనంత వరకు) ఆమె అనుభవించిన ఎనలేని మానసిక వేదన, ఎదుర్కొన్న బ్రతుకు భయం, ఎడతెగని తపన, తీరని కష్టం, (వేంపల్లెలో వున్న నాలుగేండ్లు రోజూ వేకువనే 3 గంటలకు నిద్రలేస్తే రాత్రి 10 గంటలకు గానీ ఆమె కార్యక్రమం తెమిలేది కాదు) కార్చిన అంతులేని కన్నీటికి వెలకట్టలేము. ఆనాడామె ఆ నిర్ణయం తీసుకొని వుండకపోయినట్లైతే, ఈనాడు త్రిభాషాప్రవీణ, రచయిత, ఇంజనీరు పుల్లారెడ్డి, సాహితీవేత్త, బహుగ్రంథకర్త, 'కోమల సాహితీ వల్లభ' డా॥ ప్రభాకరరెడ్డి ఆ స్థాయికి ఎదిగి ఉండలేరన్నది గమనార్హం. మా తండ్రి గతించిన కొత్తలో (వేంపల్లె జీవితం తర్వాత దాదాపు 20 ఏళ్ళకు) నేను "మీ వాళ్లందరి మాటలు కాదని వేంపల్లెకు వెళ్ళాలని నీవు నిశ్చయించడం నాకు ఆశ్చర్యం కలిగించింది. ఎందుకంటే కాస్తో కూస్తోవున్న స్థిరాస్తి నీపేరనే వుంది. నీవు కాదంటే మా నాయన చేయగలిగిందేమీ లేదుకదా!" అని మా అమ్మనడిగాను.

ఆమె అందికదా! "నాయనా! మన వూళ్ళో మనకంటే భూవసతి ఎక్కువగా వున్న వాళ్ళు కూడా కొందరు పెద్దరెడ్ల యిళ్ళలో జీతానికున్నారు. మనకున్న 10 ఎకరాల్లో మంచిది 5 ఎకరాలే. మిగతాది వున్నా లేనట్లే. అందువల్ల వాళ్ళ మాటలు వినివుంటే మీరు నలుగురూ జీతగాళ్ళుగా బ్రతకాల్సి వచ్చేది. మహా అయితే పాలగిరిలో జీతగాళ్ళుగా బ్రతకవలసిన మీరు వేంపల్లెలో కూడా అదే పని చేస్తారు. అదృష్టముంటే చదువులో ప్రకాశించవచ్చు. భవిష్యత్తు ఆశాజనకంగా వుండొచ్చని బయలుదేరాను" అంది.

నాకప్పుడు తెలిసింది చదువుకున్న నాకంటే చదువురాని నా తల్లి ప్రపంచాన్ని బాగా చదివిందని, ఆ విధంగా ఆమె తన బిడ్డల బంగారు భవిష్యత్తుకు రాచబాట తానే వేసుకుంది.

వేంపల్లిలో నన్ను మూడవ ఫారం (8వ తరగతి)లో పెద్దతమ్ముని 4వ తరగతి క్లాసులోను, రెండవ తమ్ముని 2వ తరగతిలో చేర్పించారు. మా జీవికకింకో ప్రధాన సాధనం హోటల్‌కు పాలు అమ్మడం. ఆనాడు మద్రాసు కొలత శేరు పాల ఖరీదు ఎనిమిది అణాలు. తెల్లవారు జామునే మూడు గంటలకు నిద్రలేచి వంటావార్పు చేసి పాలు పితికి నాతో హోటల్‌కు 5 గంటలకు పంపేది.

పైన ఉదహరించిన ప్రొద్దుటి కార్యక్రమం ముగియగానే మా అమ్మ పశువుల మేత కోసం పచ్చిగడ్డి కోసుకొని రావడానికి, తెలిసిన వారి పొలంకు వెళ్తుంది. ఈ మధ్యలో ఇద్దరి తమ్ముళ్ళతో నేను స్కూల్‌కు వెళ్తాను. ఇంట్లో చిన్నవాడు ప్రభాకరరెడ్డి ఒంటరిగా వుండేవాడు. ఇంటికి తాళం వేసి చెవి ఆయన మొలతాడుకు కడుతుంది మా అమ్మ. "ఎవరొచ్చినా తాళం చెవి యివ్వొద్దు, అన్నగార్లు వస్తే మాత్రం యివ్వు" అని ఆయనకు మా అమ్మ సుగ్రీవాజ్ఞ. అంతే!

ఇంటి అరుగుమీద కదలకుండా 'కసబియాంక' లాగా కూర్చొనివుండేవాడు. ఆ అరుగు క్రిందనే ఆ వీధి పిల్లలు ఆడుకుంటూ వుంటారు. అయినా ఆయన కూర్చున్న స్థలం నుండి కట్టు కదిలేవాడు కాదు. ఈ విషయం మా యింటి దగ్గర వుండే చిల్లరకొట్టు ముసలమ్మ చెప్పేది. మేమొచ్చి తాళం చెవి అడిగితే చొక్కా ఎత్తి తాళం చెవి చూపిస్తాడు. ఆ రోజుల్లో చిన్నపిల్లలకు నిక్కర్లు, డ్రాయర్లు (ముఖ్యంగా మగపిల్లలకు) దాదాపు రాయలసీమ గ్రామీణ ప్రాంతమంతా వుండేవి కావు.

మేము తలుపు తెరిచి ఆయనకు అన్నం పెట్టి, మేమూ తిని, మళ్ళీ తాళం చెవి ఆయన మొలతాడుకు కట్టి స్కూలుకు వెళ్ళేవాళ్ళం. మా అమ్మ ఎప్పుడో చీకటి పడేటప్పుడు ఆపసోపాలుపడ్తూ యిల్లు చేరుకొని గేదెల సంరక్షణ, వంటావార్పూ చూసుకొనేది. ఇది ఆమె రోజువారీ తప్పని కార్యక్రమం.

1952లో నేను ఎస్సెల్సీ ఉత్తీర్ణుడనైన తరువాత వి.ఆర్.యన్.కాలేజి (ఊటుకూరి రామయ్య శ్రేష్ఠి కాలేజి), చీరాలలో ఇంటర్మీడియట్ యం.పి.సి. విభాగంలో చేర్పించారు. నాతో పాటే మిగతా కుటుంబ సభ్యులు. ముగ్గురు తమ్ముళ్ళను వారి వయస్సులకు తగిన తరగతుల్లో చేర్పించడం జరిగింది.

చీరాలలో మేము అద్దెకుంటున్న యిల్లు చిన్న డాబా. నెల అద్దె రూ.20/-లు. మా జీవనోపాధికి ఒక 'మెస్' మొదలు పెట్టారు. నిద్రలేచింది మొదలు మళ్ళీ నిద్రపోయే వరకు మా అమ్మకు ఒకటే పని. సహాయకులెవరూ వుండేవారు కాదు. 1952-54లో రాయలసీమ ప్రాంతమంత కరువు విలయతాండవం చేస్తోంది. గంజి కేంద్రాలు కూడా తెరిచారు. అందువల్ల వున్న కొద్దిపాటి పొలంపైన వచ్చే స్వల్ప ఆదాయం రావడం లేదు. 'మెస్'పై వచ్చే ఆదాయం మాత్రమే జీవనాధారం.

మా అద్దె యింటి యజమానులు శ్రీ గుడిపల్లి వెంకటసుబ్బయ్య, శ్రీమతి వెంకట సుబ్బమ్మ గార్లు నిస్సంతులు. కుటుంబ వ్యవహారాలన్నీ వెంకట సుబ్బమ్మ గారే చూసుకొనే వారు. ఆనాటికి వాళ్ళు ధనిక వర్గంలోని వారే అని చెప్పొచ్చు. కారంచేడులో సారవంతమైన 15 ఎకరాల భూవసతి కూడా వుండేది. మా అమ్మ కష్టజీవి. అందరికి తలలో నాలుకగా మసలుకొనే స్వభావమామెది. తక్కువ మాట్లాడుతుంది. తన పని కష్టపడి తానే చేసుకుంటుంది. ఇతరులపైన ఆధారపడదు. మా యింటి యజమానురాలుకు ఆమె కోరిందీ, మా అమ్మకు చేతనయిందీ నిత్యం సహాయ సహకారాలందిస్తుండేది. ఇలా ఒక సంవత్సరం గడిచేసరికి మా అమ్మ వెంకట సుబ్బమ్మ గారికి ప్రీతి పాత్రురాలయ్యింది. మా అమ్మను తన సొంత అమ్మలా సంబోధించడమే గాక ఎనలేని అభిమానం, గౌరవం చూపేది. పైగా నేనంటే ఆమెకు ఎడతెగని ప్రేమ.

'మెస్' ద్వారా వచ్చే ఆదాయం కుటుంబ పోషణకు సరిపోయేది కాదు. ఆ రోజుల్లో మేము ఒకపూట గంజి తాగేవాళ్ళం. ఒకసారి అమ్మకాని ఆ అమ్మ - గుడిపల్లి వెంకటసుబ్బమ్మ - నేను గంజి త్రాగేది చూసి విషయమేమని అడిగింది. ఉన్న విషయం చెప్పాను. ఆమె కంటతడిపెట్టి మా అమ్మతో "ఈ విషయం నాకెందుకు చెప్పలేదు?" అని బాధతో అంది. "ఏ ముఖం పెట్టుకొని చెబుతామమ్మా!" మూడు నెలల ఇంటద్దె ఇంకా యివ్వలేకున్నాం గదా!" అని మా అమ్మ అవమానభారంతో అంది.

అంతే! మా యింటి యజమానురాలు మరేమీ మాట్లాడకుండా మా యింటికి కావలసిన సరుకులన్నీ తెప్పించి "ఇక నుండి నిశ్చింతగా వుండండి, అబ్బాయికి ఏ కష్టమూ కలక్కూడదు, బాగా చదువుకోవాలి. ఇక్కడ మీరున్నంత కాలం ఖర్చు నేను భరిస్తాను" అని మా అమ్మను ఓదార్చింది. నేను ఇంటర్ పూర్తి చేసినంత వరకు ఆమె మమ్మల్ని అన్ని విధాలా ఆదుకుంది. 1954లో ఇంటర్ యం.పి.సి. విభాగంలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైన 11 మందిలో నేనూ ఒకణ్ణి. నేను ఇంజనీరునైన తర్వాత ఆమె మా కోసం చేసిన ఖర్చంతా - ఆమె యిష్టానికి వ్యతిరేకమైనా సరే - తీర్చడం జరిగింది.

చీరాలలో వున్న మొదటి సంత్సరకాలంలో నేనూ, మా తండ్రి - ఎవరికి వీలుపడితే వారు - రెండవ తరగతి చదివే ప్రభాకరునికీ, చదువురాని మా అమ్మకూ చదువు చెప్పేవాళ్ళం. మా అమ్మకు వ్రాయడానికి మాత్రం వచ్చేది కాదు. కానీ 'చందమామ' మొదలైన బాలల పత్రికలను ధారాళంగా చదవగలిగేది. ఆమె కోసమూ, ప్రభాకరుని కోసమూ నెలనెలా 'చందమామ' (అప్పుడు దాని వెల ఆరు అణాలు) తెప్పించే వాళ్ళం. అందులోని కథలు పూర్తిగా చదివి తాను సరిగ్గా అర్థం చేసుకున్నానా లేదా అని తెలుసుకోవడానికి వాటిని మాకు చెప్పేది.

ఇంజనీరింగుకు అర్హత సంపాదించినా ఆర్థిక చిక్కుల వల్ల కడపలో క్రొత్తగా ప్రారంభించబడిన బి.ఏ లో నన్ను చేర్పించారు. యథావిధిగా నా తల్లిదండ్రులు, ముగ్గురు తమ్ముళ్ళు నాతో కడపలోనే వుండేవారు. కడప, ఎర్రముక్కపల్లెలో మా అద్దె యిల్లు విశాలమైన ఖాళీ స్థలంగల ఒక పెద్ద బోదకొట్టం. కరెంటు కూడా వుండేది కాదు. ఇప్పటి సి.పి.బ్రౌన్ రోడ్డులో సర్కిల్ నుండి కొంచెం లోపలికి వెళ్తే కుడివైపు ప్రధాన రోడ్డులో ఆ యిల్లుండేది. అద్దె నెలకు పది రూపాయలు. ఇక్కడ కూడా మా జీవనోపాధి మాతల్లి రెక్కల కష్టమే! మూడు గేదెలను కొని, తెలిసిన వాళ్ళ చేలకో, తోటలకో వెళ్లి గేదెలకు గడ్డి కోసుకొని వచ్చేది. పాలగిరిలో మిగిలిన ఆ కాస్త పొలంలో జొన్నలాంటి పైర్లు వేయించి, నూర్పిడైన తర్వాత ధాన్యాన్ని, గేదెలకు మేత కోసం చొప్ప ఎవరినైనా బ్రతిమాలి కడపకు తోలించుకొనేది. మొదటిలాగే హోటళ్ళకు పాలుపంపుతుండేది. 1956లో నేను బి.ఏ ద్వితీయశ్రేణిలో ఉత్తీర్ణుడనయ్యాను. క్లాసుకంతా ఒకే ఒక ప్రథమశ్రేణి వచ్చింది.

నేను బి.ఏ ఉత్తీర్ణుడనైన వెంటనే కడప జిల్లా నంది మండలం బోర్డు హైస్కూల్లో లెక్కల మాస్టారుగా చేరాను. మా కుటుంబమంతా నా వెంట షరా మామూలే! నాకు నెల జీతం రూ.89/-లు. అది యింటి ఖర్చులకు సరిపడేది కాదు. అందువల్ల అక్కడ కూడా మా అమ్మకు చేతనైన పని గేదెలను పోషించి పాలను విక్రయించి కుటుంబాన్ని నెట్టుకొచ్చేది. ఆనాటికి నా పెద్ద తమ్ముడు సత్యన్నారాయణరెడ్డి ఎస్సెల్సీ ఉత్తీర్ణుడైనాడు. ఆర్థిక యిబ్బందుల కారణంగా ఆయనను ఒంగోలు నర్సింగ్ కోర్సులో చేర్పించాము. స్టైఫండ్ ఇచ్చేవాళ్ళు.

రెండో తమ్ముడు నీలకంఠారెడ్డిని నందిమండలంలోనే ఐదోఫారం (10వ తరగతి) చిన్న తమ్ముడు ప్రభాకరరెడ్డిని ఒకటవ ఫారం (6వ తరగతి)లో చేర్పించాను. అలా 1956-57 విద్యా సంవత్సరం గడిచిపోయింది.

1957 వేసవి సెలవుల్లో ఒకరోజు నేను కడప వీధుల్లో తిరుగుతూ వుంటే మా తండ్రికి తెలిసిన ఒక అడ్వకేట్ నన్ను పిలిచి "నీకు ఇంటర్‌లో ప్రథమ శ్రేణి వచ్చిందని, ఆర్థిక యిబ్బందుల వల్ల ఇంజనీరింగ్‌కు వెళ్ళలేక బి.ఏ. చదువుకున్నావని నాకు తెలుసు. నిన్ను ఇంజనీరింగ్ చదవిస్తాను. అప్లికేషన్ పంపమని" రూ.20/-లు ఇచ్చాడు. కాకినాడ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాలుకు అప్లికేషన్ పంపడం, అనంతపురం ఇంజనీరింగ్ కాలేజీలో సీటు రావడం, 1957లో జులై ఆఖరుకు నేనా కాలేజీలో చేరడం అంతా నాటకీయంగా జరిగింది.

నేను ఇంజనీరింగ్ నాలుగేళ్ళు పూర్తిచేసి 1961లో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలో జూనియర్ ఇంజనీర్‌గా చేరినంత వరకు తనకున్న పరిమిత వనరులతో మూడవ, నాలుగవ కుమారులను పోషిస్తూ చదివించింది. తన రిలే పరుగు పందెం ప్రతిభావంతంగా నిర్వహించి తర్వాత గెలిపించవలసిన బాధ్యత పెద్ద కుమారుడనైన నాకప్పగించింది. చిన్న తమ్ముడు ప్రభాకరరెడ్డిని ఎస్సెల్సీ నుండి ఎమ్.డి. వరకు చదివించి ప్రొద్దుటూరులో శిశువైద్యునిగా ప్రాక్టీస్ పెట్టించాము. రెండో తమ్ముడు నీలకంఠారెడ్డిని రెండుసార్లు పియుసి చదివించినా పరీక్ష వ్రాయలేదు.

మా తల్లి 1974 నుండి ప్రభాకరరెడ్డి దగ్గరే ప్రొద్దుటూరులో చివరి వరకు వుంది. దాదాపు 32 ఏళ్ళు తమ్ముడు ఆమెకు సేవచేస్తూ గడిపాడు - అలా అనడంకంటే వయసుపైబడినా మాతల్లే వారి కుటుంబానికి సేవ చేస్తూండేదని చెప్పాలి. తన జీవితకాలమంతా ఆమె తన పిల్లలు, మనుమలు, మనుమరాండ్ర సేవార్థమే పాటుపడింది. ఆ ముది వయసులో కూడా మంచం, పరుపు, దోమతెర వాళ్ళకు స్వయంగా అమర్చితేగాని ఆమెకు తృప్తిగా వుండేది కాదు.

తన అవసరాలు యివీ అని ఎప్పుడూ నోరు తెరచి అడిగిన పాపాన పోలేదు. ఏవైనా తినుబండారాలు, పళ్ళు మొదలైనవి తెచ్చిస్తే "ఇవన్నీ నాకెందుకు నాయనా! నేను ఏది తిన్నా సరిపోతుంది.

మీరూ, పిల్లలు తినండి" అనేది. తమ్ముడు మాతల్లి ప్రేమానురాగాలను, సేవానిరతిని గూర్చి చెప్పిన మరొక ఉదంతం. వేసవిలో ఎప్పుడైనా విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు మధ్యాహ్న సమయంలో ఉక్కకు తాళలేక తమ్ముడు వాకిలికెదురుగా చాప పరుచుకొని పడుకుంటే ఆయన సేద తీరేటంత వరకు విసురుతూ కూర్చుండేదంట. ఎంత వారించినా వినేది కాదంట.

తమ్ముని చిన్న బిడ్డలను (హిమబిందు – 8 ఏళ్ళు), నరేంద్ర – 3 ఏళ్ళు) 1987 ప్రాంతాల – అంటే ఆమెకు 76 ఏళ్ల వయసులో రోజూ స్కూలుకు తీసికెళ్ళి మళ్ళీ సాయంత్రం తీసుకొచ్చేది. నరేంద్ర నడిచేవాడు కాదు. ఎత్తుకొని వెళ్ళి మళ్ళీ మోసుకు రావాల్సిందే. ఆ పని మా అమ్మకు నిత్యకృత్యం. ఒక రోజు నరేంద్రతో "ఒరే! చిన్నోడా నిన్ను మోసి, మోసి నా చేతులు పడిపోతున్నాయి.

"నేను చచ్చిపోతే నిన్నెవరెత్తుకుంటార్రా?" అందట మా అమ్మ. అందుకా చిన్నవాడు "ఏం భయపడకు నానమ్మా! నేను నిన్ను చచ్చిపోనివ్వను. నువ్వు లేకపోతే నాకెట్లా?" అనేవాడంట. పైగా రోజూ వాడామె పక్కనే పడుకునేవాడు. మా అమ్మ తన ముఖం వాని వైపు లేకుండా అవతలివైపుకు తిప్పుకొని పడుకుంటే ఆ చిన్నవాడు మళ్ళీ ఆమె ముఖాన్ని తనవైపుకు తిప్పుకొనేవాడు. అప్పుడు మా అమ్మ "ఒరే! నరేంద్రా నేను వక్కాకు, కట్టెలపొడి (పొగాకు బదులుగా తాంబూలంలో వాడే పొగాకు కాడలపొడి) వేసుకుంటాను కదా! అందువల్ల నానోరు వాసన వస్తుందని యివతలివైపుకు ముఖం తిప్పుకొని పడుకుంటాను" అనేది.

ఆ చిన్నవాడు తక్కువ తిన్నవాడు కాదు. "ఏ వాసనాలేదు. నా పక్కకు తిరగమని" ఆదేశించి కాలు, చెయ్యి ఆమె మీద వేసుకొని పడుకొనేవాడట. మా అమ్మ నవ్వి ఒక సందర్భంలో ఈ విషయాలు నాతో చెప్పింది. పిల్లలపైన పెద్దలు ప్రేమానురాగాలు కురిపించినప్పుడే యిలాంటి మరపురాని మధురస్మృతులకు చోటుంటుంది.

ఒకరోజు నేను మా అమ్మను చూడటానికి ప్రొద్దుటూరుకు వెళ్తే (పగలు 11 గం॥ల ప్రాంతం) ఆమె దుప్పటికప్పుకొని కదలకుండా పడుకొని వుంది. నేను దగ్గరికి వెళ్ళినా లేవలేదు. ఏమైందోనని చెయ్యి పట్టుకొని చూశాను. శరీరం బాగా కాలిపోతూ వుంది. "విషయం తమ్మునికి చెప్పకుండా వుంటే ఎట్లా?" అన్నాను. "వాడేమీ చేస్తాడు నాయనా! ఏవో మాత్రలిస్తాడు. తగ్గొచ్చు, తగ్గకపోవచ్చు. తగ్గకపోతే మళ్ళీ వేరే మాత్రలిస్తాడు. ఎందుకీ బాదరబందీ? అదే తగ్గుతుందిలే!" అంది.

తమ్ముడు వస్తూనే "నువ్వు డాక్టరువని కదా అమ్మను నీ దగ్గర వుంచింది. ఎనభయ్యేళ్ళు దాటిన వయస్సామెది. రోజూ ఉదయం 'క్లినిక్'కు వెళ్ళేటప్పుడొకసారి, రాత్రి పడుకోబోయే ముందొకసారి ఆమెను పరీక్షించొచ్చుకదా! ఆమెకెంత అనారోగ్యంగా వున్నా నోరు తెరచి చెప్పదని నీకు తెలుసు. నీ పద్ధతి నాకేం నచ్చలేదయ్యా! అని అన్నాను. అప్పటి నుండి ప్రతిరోజూ ఉదయం, రాత్రి స్టెతస్కోప్‌తో అమ్మను పరీక్షించేవాడట తమ్ముడు.

మా అమ్మ మహాపొదుపరి. ఒకసారి తమ్ముడు కట్టెలపొడి 'స్టాక్' వుండాలని ఎక్కువ తెచ్చిపెట్టాడు. "ఇంత ఎందుకు తెచ్చావు నాయనా? నేను ఎప్పుడు చచ్చిపోతానో తెలియదు. ఆ తర్వాత యిది మిగిలిపోతుంది కదయ్యా?" అన్నదట. ఇంటి సరుకులు దారాలతో కట్టిన పొట్లాలు వస్తుంటాయి. ఆ దారాలనంతా ఒక పుల్లకు చుట్టి వుంచుతుంది మా అమ్మ. ఇంటి కాంపౌండులోని మల్లెలు, జాజులు, కనకాంబరాలు కోసి ఆ దారంతో మాలలల్లి మనుమరాలు హిమబిందును అలంకరిస్తుండేది. ఆమె పొదుపుకు ఆత్మీయానురాగాలకు కాణాచి. ఈ పొదుపరితనం తమ్మునికి అలవడింది.

కొద్దికాలమైనా నా దగ్గర వుండాలన్న ఆమె ఆరాటం నా సంసారంలోని ఒడిదుడుకుల వల్ల వీలుపడదని మనస్సులో బాధపడుతూండేది. ప్రభాకరరెడ్డి కొడుకుగా, డాక్టర్‌గా తన కర్తవ్యం ఆమె యెడల చక్కగా నిర్వర్తించాడు.
నేను చివరిసారిగా మా అమ్మతో మాట్లాడింది మే నెల 2006న ప్రొద్దుటూరులో, "వెన్నెముక జబ్బు వల్ల ఆపరేషన్ చేయగా నాకు రెండు కాళ్ళు చచ్చు పడిపోయిన విషయం నీకు తెలుసు గదమ్మా! వంగి నమస్కారం చెయ్యలేను. బహుశః యిదే ఆఖరి చూపేమో!" అని తమ్ముని యింట్లో నుండి డ్రైవర్ సహాయంతో మెల్లగా బయటికి వచ్చి కారులో కూర్చున్నాను. ఆమె పెరటి వాకిలి వరకు వచ్చి కన్నీటితో వీడ్కోలు పలికింది.

అంతే! మళ్ళీ ఆమెను మాట్లాడే స్థితిలో వుండగా చూచే భాగ్యాన్ని దేవుడు నాకు కల్పించలేదు. సర్జరీ వల్ల నాకు ఎప్పుడు పడితే అప్పుడు దూరప్రయాణం చేయడానికి వీలుపడేది కాదు – తప్పని పరిస్థితుల్లో తప్ప!
20–9–2006న ఉదయం 10 గంటలకు తమ్ముడు ప్రభాకరరెడ్డి "అమ్మకు ప్రమాదంగా వుంది, వెంటనే బయలుదేరి రమ్మ"న్నాడు. కారు రిపేరులో వున్నందువల్ల 21–9–2006న సాయంత్రం 5 గంటలకు ప్రొద్దుటూరులో ఆమె దగ్గరికి ఎలా చేరుకోగలిగానో నా ఊహకందని విషయం. నేను వెళ్ళేసరికి ఆమె మాట పడిపోయింది. "అన్న వచ్చినాడు చూడమ్మా!" అని తమ్ముడనగానే నన్ను గుర్తించినట్లు తల కొంచెం కదిలింది.

23–9–2006 శనివారం సాయంకాలం గం॥ 4.37 ని॥లకు హస్తనక్షత్రం రెండవ పాదంలో ఆమె అసువులు అనంత వాయువుల్లో లీనమై పొయ్యాయి. తమ్ముని కళ్ళ నుండి రెండు అశ్రువులు రాలి ఆమె ముఖం మీద పడ్డాయి. నా తల ఆమె రెండుకాళ్ళ మధ్య వుంచి నేను అశ్రునయనాలతో చూస్తూ వుండిపోయాను.

ముగింపు:
ఈనాడు నా ముగ్గురు బిడ్డలు – ఒక అమ్మాయి, ఇద్దరబ్బాయిలు – విదేశాల్లో డాక్టర్లుగా వుండడం, తమ్ముడు ముగ్గురు బిడ్డలు – ఇద్దరబ్బాయిలు ఇంజనీర్లు, ఒక అమ్మాయి (అమెరికాలో వుంది) – మంచి ఉద్యోగాల్లో వున్నారంటే మా అమ్మ తన సంతతి కోసం నిరంతరం పడిన కష్టమే కారణం – మరొకటి కాదు.
మా అమ్మ (1911–2006)కు వ్రాయడం రాదు. అందువల్ల ఆమె అనుభవించిన బాధామయ గాథలు ఆమెలోనే వుండిపోయాయి. సందర్భం వచ్చినప్పుడెప్పుడో ఒకటీ, అరా నాతో ముచ్చటించినవి, నేను చూచినవి మాత్రమే సంగ్రహంగా ఈ వ్యాసంలో పొందుపరిచాను.

**-కోడూరు పుల్లారెడ్డి, సెప్టెంబరు 2015 మిసిమి**

**-మిసిమి పత్రిక వారి సౌజన్యంతో**





# నేను ప్రస్తుతాన్ని...

నేను ప్రస్తుతాన్ని
గతానికి శిఖరాన్ని
వర్తమానాన్ని
భావికి ఆధారాన్ని
నేను నేడనెడు దాన్ని
"నిన్నటి స్వప్నాన్ని
రేపటి జ్ఞాపకాన్ని"
నేను ప్రస్తుతాన్ని
ఇప్పటి క్షణాన్ని

నేను గతిని
గతించిన గతానికి పుట్టినదాన్ని
గతి పుట్టించి గతించేదాన్ని
నేను గతిని ప్రస్తుతాన్ని
నేను ఉన్నదాన్ని
బ్రతికున్నదాన్ని
గతి ఉన్నదాన్ని మతి ఉన్నదాన్ని

నేను ప్రస్తుతాన్ని
నేను కలను
నేను కలకాలాన్ని
ఉండి ఉన్న దనాన్ని
ఉన్నదాన్ని ఉండేదాన్ని
నేను ప్రస్తుతాన్ని
నిన్న నివురుకప్పిన నిప్పు కణాన్ని
నేటి రాజిన రోజుని
నిగనిగలాడే 'నెగణ్ణి'
రేపును రేపే 'దగణ్ణి'
మునుపు చెల్లించిన ముడుపును

ఇప్పటికి మనుగడుపును
రేపును దాల్చిన కడుపును
నేను ప్రస్తుతాన్ని వర్తమానాన్ని

గతాన్ని స్వగతంగా గలదాన్ని
భావిని స్వభావంగా గలదాన్ని
నేను జీవనాన్ని జీవనదాన్ని
భావనదాన్ని నేను నవాన్ని
నేను కవనాన్ని నేను ప్రస్తుతాన్ని
నేను అక్షరాన్ని నేను సాగేదాన్ని
నేను నా దాన్ని నేను క్షణాన్ని
క్షణంలో వచ్చినదాన్ని
క్షణాన్ని తెచ్చేదాన్ని
నేను ప్రస్తుతాన్ని

గతానికి కాలుణ్ణి
కాదు బాలుణ్ణి
భావి గర్భితుణ్ణి
నేను ప్రస్తుతాన్ని

**- కాళోజి నారాయణరావు, అక్టోబరు 2015 మిసిమి**

**- మిసిమి పత్రిక వారి సౌజన్యంతో**

# శ్రీ శ్రీ కవిత

పోనీ,
పోనీ,
పోతేపోనీ,
సతుల్, సుతుల్, హితుల్ పోనీ
పోతే
పోనీ !
రానీ,
రానీ,
వస్తే రానీ,
కష్టాల్, నష్టాల్,
కోపాల్, తాపాల్, శాపాల్ రానీ!
వస్తే
రానీ! తిట్లూ, రాట్లూ, పాట్లూ
రానీ!
రానీ,
రానీ!
కానీ
కానీ!
గానం, ధ్యానం !
హాసం, లాపం!
కానీ! కానీ!
కళారవీ!
సవీ!
కవీ!

# మనసు్స



మనస్సు ఒక విజ్ఞాన దీప్తి
మానవునిలోని ఒక రహస్య శక్తి
మనస్సు బుద్ధిని వికసింపచేయు సాధనం
మంచి చెడులను విశ్లేషణ చేయి ఆయుధం
మమతానురాగాలకు నిలయం
మనస్సుకు చైతన్యమే మూలం
మన జీవన నౌకను ముందుకు నడిపే ఆలయం
మనస్సును ప్రేరేపిస్తే అవుతుంది మార్గదర్శకం
మనస్సును ఒత్తిడి చేస్తే అవుతుంది శూన్యం
మనస్సుకు లేదు పేద, ధనిక తారతమ్యం
మనస్సుకు ప్రతిభను జోడిస్తే ఇస్తుంది సౌశీల్యం
మనస్సును అదుపులో ఉంచితే ఆనందాల నిలయం
లేనిచో...
మాయదారి మనస్సు చేస్తుంది విలయ తాండవం

**1792-ఎన్.హిమశ్రీ, 9వ తరగతి**



# ప్రత్యేకత

కోపంతో మాట్లాడితే
గుణాన్ని కోల్పోతారు
అధికంగా మాట్లాడితే
ప్రశాంతతని కోల్పోతారు
అనవసరంగా మాట్లాడితే
అర్థాన్ని కోల్పోతారు
అహంకారంతో మాట్లాడితే
వ్యక్తిత్వాన్ని కోల్పోతారు
అబద్ధాలు మాట్లాడితే
పేరును కోల్పోతారు
ఆలోచించి మాట్లాడితే
ప్రత్యేకతతో జీవిస్తారు

కనుక, ప్రత్యేకతతో జీవించడానికి
అందరూ ప్రయత్నించండి.

**2391-బి.ఎల్.ఇషిత, 10వ తరగతి**

# మా తోట

అందమైన మా బడి తోట
అలరించేను ప్రతిచోట
పచ్చ, పచ్చని చెట్లతో,
చల్లనైన చిరుగాలులతో
రంగు, రంగుల పూలతో
హాయినిచ్చే సువాసనలతో
పక్షుల కిలకిలరాగాలతో
అందమైన మా బడి తోట
ఆనందింపజేసెను ప్రతిపూట



**3025-వి.పూజిత్ కుమార్, 4వ తరగతి**





# విజ్ఞాన యాత్ర (తరువాయి భాగం)

ఇప్పుడు మీకు పాపికొండలు గురించి వివరిస్తాను వినండ్రా!

“పోలవరం నుండి గోదావరిలో లాంచి ద్వారా ప్రయాణం చేసి పాపి కొండలు చేరుకోవచ్చు. పాపి కొండల నడుమ గోదావరి అతి వేగంతో ప్రవహిస్తుంటుంది. పాపి కొండల అడవులలో మృగాలు ఎక్కువగా ఉంటాయి. ఔషధాలు, మూలికలు బాగా దొరుకుతాయి. ఇక్కడ ఆదివాసులు ఎక్కువ.

పశ్చిమ గోదావరి జిల్లా

పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు, భీమవరం, తణుకు, ద్వారకా తిరుమల, పాలకొల్లు తదితర పట్టణాలున్నాయి. పంచదార, కాగితం, జనపనార పరిశ్రములున్నాయి. భారతదేశంలో అన్నిటి కన్న పెద్దదైన మంచినీటి సరస్సు- కొల్లేరు, ఈ జిల్లాలోనే ఉన్నది.

“కైకలూరుకు ఉత్తర భాగంలో కొల్లేరు సరస్సు ఉందర్రా పిల్లలూ! ఇక్కడ ఎంచక్కని ప్రకృతి అందాలు ఉంటాయి. సరస్సు మధ్యలో 25 వరకు చిన్న చిన్న దీవులు ఉన్నాయి. కొల్లేరు సరస్సులో ఎంచక్కని కొంగలు ఉంటాయో తెలుసా? ఇవి విదేశాల నుండి శీతాకాలంలో వలస వస్తాయి.

తరువాత కృష్ణా జిల్లా

“పిల్లలూ! మీరు కృష్ణానది పేరు విన్నారు కదా”!

తాతయ్య గారు అడిగారు.

“అవును తాతయ్యా! విన్నాం! మరేమో పుష్కరాల్లో అక్కడ స్నానాలు చేస్తారట గదా!” పిల్లలు గబగబా చెప్పేశారు.

“అవునర్రా! కృష్ణాజిల్లాలో మరి మనకు చూడదగ్గ ప్రదేశాలు ఏమేమి ఉన్నాయో చెప్పనా?”

‘చెప్పండి తాతయ్యా’!

కృష్ణానదీ తీరాన ఉన్న విజయవాడలో కనకదుర్గ ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచిందర్రా! అలాగే ప్రకాశం బ్యారేజి కూడా ఎంతో పెద్దది. గాంధీ కొండ, ఆకాశవాణి కేంద్రం, అతి పెద్ద రైల్వే జంక్షన్ ఇక్కడ ఉన్నాయి.” ఇంకా విజయవాడకు 60 కి.మీ. దూరంలో కూచిపూడి అనే గ్రామం ఉందర్రా! కూచిపూడి నృత్య కళ పుట్టింది ఇక్కడే!

తదుపరి కొండపల్లి. “పిల్లలూ! మీరు కొండపల్లి బొమ్మలు ఎప్పుడైన చూశారా?” తాతయ్య గారు పిల్లల్ని అడిగారు.

“ఓ! చూశాం తాతయ్యా! మరే! దసరాకి బొమ్మల కొలువు పెట్టాం గదా! అందులోనేమో బోలెడు కొండపల్లి బొమ్మలు పెట్టాం తాతయ్యా!” పిల్లలంతా ఒక్కసారిగా అరిచి చెప్పారు.

"భేష్! మీకు బాగా గుర్తుందర్రా పిల్లలూ! మరి ఆ కొండపల్లి బొమ్మలు ఎక్కడ తయారవుతాయో తెలుసా? కృష్ణా జిల్లా కొండపల్లిలో. కొండపల్లి గ్రామం చుట్టూ 12 మైళ్ళ దూరం కొండలు ఉండటం వల్ల ఈ గ్రామానికి ఆ పేరు వచ్చింది. ఆ చుట్టూ ఉన్న కొండలలో దొరికే ఒక రకమైన చెట్ల కర్రతోనూ, లక్కతో కొండపల్లి బొమ్మలను తయారు చేస్తారు. ఇప్పుడు తెలిసింది కదా!

"తెలిసింది తాతయ్యా!" సరే, ఇప్పుడు గుంటూరు జిల్లా గురించి చెబుతాను.

ఈ జిల్లా పొగాకు పంటకు ప్రసిద్ధి. శాతవాహన రాజులు 500 సంవత్సరాలు పాలించిన రాజధాని ధాన్యకటకం. అదే ధరణికోట అయింది. తదుపరి బౌద్ధ క్షేత్రాలలో ముఖ్యమైన అమరావతి గురించి వినండి.

"మన రాష్ట్రంలోని బౌద్ధ క్షేత్రాలలో అమరావతి చాలా పురాతనమైంది. చూసి తీరవలసిన పట్టణం ఇది. అశోకుని కాలంలో అమరావతి స్థూప నిర్మాణం జరిగింది. శాతవాహనులు, ఇక్ష్వాకులు దీన్ని అభివృద్ధి చేశారు. అమరావతిలో అద్భుత శిల్ప సంపదతో కూడిన అమరలింగేశ్వర స్వామి ఆలయం ఉందర్రా పిల్లలూ! వింటున్నారా. మరి ఆ ఆలయంలో 36 అడుగులు ఎత్తు శివలింగం ఉంది. అమరావతిలో అపురూప శిల్పసంపదతో ఒక మ్యూజియం కూడా ఉంది. ఇక్కడే బుద్ధుని అవశేషాలపై నిర్మించిన మహాచైత్యం ఉంది. ఇప్పుడు ఇదే మన రాష్ట్రానికి క్రొత్త రాజధాని అవుతోంది.

"పిల్లలూ! నాగార్జున సాగర్ అనగానే మీకు ఏమి గుర్తొస్తుందర్రా!" అడిగారు మాధవయ్యగారు.

పిల్లలకు వెంటనే జవాబు దొరకలేదు. ఒకరి ముఖాలు ఒకరు చూచుకున్నారు.

"సరే! నేనే చెపుతాను. వినండి మరి. కృష్ణానది మీద నిర్మించిన నాగార్జున డ్యామ్ ప్రక్కన ఊరే నాగార్జున సాగర్. ప్రపంచంలో మూడవ స్థానం పొందిన నాగార్జున సాగర్ ప్రాజెక్టు మనకు చాలా గర్వకారణమైంది. జలాశయం మధ్యలో నాగార్జున కొండ ఉంది. నాగార్జునాచార్యుని విగ్రహం, నాగార్జున మ్యూజియం ఇక్కడ ఉన్నాయర్రా. మరి నాగార్జున సాగర్‌ను గొప్ప బౌద్ధ క్షేత్రంగా చెప్పవచ్చు. నాగార్జున సాగర్ కుడి కాలువను లాల్ బహదూర్ కెనాల్ అనీ అంటారు. ఇక్కడ చూడదగిన ప్రదేశాల్లో క్రోకడైల్ శాంక్చ్యురీ కూడ ఉంది.

"గుంటూరు, విజయవాడ మధ్యలో మంగళగిరి ఉందర్రా. మంగళగిరి ప్రత్యేకత ఏమిటో తెలుసా? ఇక్కడ మంగళగిరి కొండ ఏనుగు ఆకారంలో ఉంటుంది. మంగళగిరిలో నరసింహస్వామి ఆలయం ఉంది. ఈ ఆలయ గోపురం ఎత్తు ఎంతో తెలుసా? 190 అడుగులు."

"పిల్లలూ! మీరందరూ పెన్నానది పేరు వినే ఉంటారు కదా! పెన్నానది నెల్లూరు జిల్లాలో ప్రవహిస్తున్నదర్రా! నెల్లూరులోని అల్పగిరి రంగనాయక స్వామి ఆలయం చాలా ప్రసిద్ధి గాంచినది. అతి పెద్దదైన ఆ ఆలయం పెన్నానది ఒడ్డుననే ఉంది. ఇంకా నెల్లూరు జిల్లాలో అభ్రకం ఎక్కువగా దొరుకుతుందర్రా."

"పిల్లలూ! మీరు రాకెట్ ఎప్పుడైనా చూశార్రా"! తాతయ్య గారు అడిగారు.

"రాకెట్ అంటే చిన్నిగాడు పేపర్‌తో తయారు చేస్తాడు అదేనా తాతయ్యా!?" బుజ్జి సందేహంగా అడిగింది. తాతయ్య గారు తన బోసి నోటితో పకపకా నవ్వి చెప్పారు.

"అరెరె! అది కాదర్రా! ఆకాశ మార్గంలో ప్రయోగించే రాకెట్ అన్నమాట. మరి నెల్లూరు జిల్లా, శ్రీహరికోటలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రాకెట్ ప్రయోగ కేంద్రం ఉన్నది. శ్రీహరికోట ఒక దీవి. శ్రీహరికోటకు దగ్గర్లోనే పులికాట్ సరస్సు కూడా ఉంది. ఇక్కడ రకరకాల పక్షులు బోలెడు ఉంటాయి".

"నెల్లూరుకు 20 కిలో మీటర్ల దూరంలో మైపాడు ఉంది. ఇక్కడ 5 కిలో మీటర్ల పొడవున బీచ్ ఉంది. అంతగా అభివృద్ధి చెందలేదు గానీ మైపాడు బీచ్ చాలా చక్కగా ఉంటుంది" అని చెప్పి ఆగి, కళ్లద్దాలు తీసి పైన ఉత్తరీయంతో తుడుచుకుని, వాలు కుర్చీలోంచి లేచారు మాధవయ్యా గారు.

"అంతేనా తాతయ్యా! ఇంకా మనకు చూడతగిన ప్రదేశాలు లేవా?" పిల్లలంతా దిగులుగా ఒక్కసారిగా అడిగారు.

"లేకేమర్రా! ఇంకా బోలెడు ఉన్నాయి. మరి చీకటి పడిపోయింది కదర్రా పిల్లలూ! మీరంతా వెళ్లి భోజనాలు చేసి నిద్రపోండి. మళ్ళీ రేపు చెపుతాను" అంటూ మాధవయ్య గారు లోపలికి నడిచారు.

పిల్లలంతా అంతవరకూ తాతయ్య గారు చెప్పిన విషయాలనూ, విశేషాలనూ కలగాపులగంగా, రణగొణ ధ్వనితో మాట్లాడుకుంటూ లేచారు.

మరుసటి తెల్లారి పిల్లలంతా చకచకా తయారై తాతయ్య గారి దగ్గరికి వచ్చేశారు. అప్పటికే తాతయ్యగారు పూజ ముగించుకుని ప్రసాదం తీసుకుని వచ్చి వాలు కుర్చీలో కూర్చున్నారు. పిల్లలు రాగానే "రండర్రా! రండి!! ఇదుగో ప్రసాదం తీసుకోండి" అంటూ పిల్లలందరికీ ప్రసాదం ఇచ్చారు.

"ఆ ఇప్పుడు మిగతా విశేషాలు చెపుతాను శ్రద్ధగా వినాలి మరి" అంటూ మొదలు పెట్టారు.

"పిల్లలూ! చిత్తూరు జిల్లాలో ముఖ్యంగా చూడదగిన ప్రదేశం ఏమిటో తెలుసా? తిరుపతి.

అదుగో. రాము మెడలో ఉండే ఆ గొలుసులో వెంకటేశ్వరస్వామి బొమ్మ ఉంది చూశారూ! ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వెలిసిన పుణ్యక్షేత్రం తిరుపతి. తిరుమలలో వెంకటేశ్వరస్వామి బ్రహ్మాండమైన ఆలయం ఉంది. ఇక తిరుపతిని దిగువ తిరుపతి అంటారు. తిరుపతి నుండి తిరుమలకు చక్కని ఘాట్ రోడ్డు ఉంది.తిరుమల వెళ్లే దారిలో కపిల తీర్థం ఉంది. కొండల నుండి కపిల తీర్థంలో జాలువారే జలధార చూసి తీరవలసినదే. తిరుమల కొండపై ఇంకా ఆకాశ గంగ, పాపనాశనం, తుంబుర తీర్థం ఉన్నాయని మీకు తెలుసా?" తిరుమల కొండ మీద వరాహస్వామి ఆలయం, సహజమైన శిలా తోరణం ఉన్నాయి.

"తిరుపతిలో ఇంకా గోవింద రాజస్వామి ఆలయం, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం, టి.టి.డి. మ్యూజియం, అలివేలు మంగాపురం, శ్రీనివాస మంగాపురం చూడదగిన ప్రదేశాలు"

"పిల్లలూ! తిరుపతి వెళ్లినవారు తప్పనిసరిగా శ్రీ కాళహస్తి కూడ వెళతారు. గొప్ప మహిమాన్వితమైన క్షేత్రం శ్రీకాళహస్తి. శ్రీ అనగా సాలెపురుగు, కాళము అనగా పాము, హస్తి అనగా ఏనుగు. శ్రీకాళహస్తి కథ గురించి మీకు తెలుసా? శివుని ఆరాధించడంలో సాలెపురుగు, పాము, ఏనుగు ఒకదానితో ఒకటి పోటీపడి, మూడునూ మరణించి, శివుని సన్నిధిని చేరడం వలన ఈ క్షేత్రానికి శ్రీకాళహస్తి అని పేరు వచ్చింది. చుట్టూ చిన్న కొండలతో శ్రీకాళహస్తి చూడటానికి ఎంతో చక్కగా ఉంటుందర్రా. ఆంధ్ర దేశాన్ని త్రిలింగ దేశము అంటారు.

ఈ మూడు లింగాలలో ఒకటి శ్రీశైలములో, ఒకటి ద్రాక్షారామములో, మరొకటి శ్రీకాళహస్తిలో ఉన్నాయి. కాళహస్తి పట్టణానికి ఆనుకొని స్వర్ణముఖి నది ప్రవహిస్తున్నది. తదుపరి మనం తెలుసుకోవలసినది చంద్రగిరి.

“పిల్లలూ! మనమంతా ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధ వహిస్తుంటాం కదా! మదనపల్లి ఆంధ్ర దేశంలోనే గాక భారతదేశంలో సైతం ప్రసిద్ధిగాంచింది. మంచి ఆరోగ్యవంతమైన ప్రదేశంగా మదనపల్లికి పేరు ఉంది. ఏమిర్రా పిల్లలూ! మీ తల్లిదండ్రులు మిమ్మల్ని స్కూల్లో చేరేటప్పుడు మంచి స్కూలు వెతికి చేరుస్తారు కదా! అలాగే మదనపల్లికి 8 కిలో మీటర్ల దూరంలో ఉన్న రుషివ్యాలీలో మంచి పబ్లిక్ స్కూల్ ఉంది. అక్కడ ఎంతో బాగా చదువు చెపుతారట. మనదేశం నుంచే గాక విదేశాల నుంచి కూడా పిల్లలు వచ్చి అక్కడ చేరుతారు. ఇక మదనపల్లి సమీపంలో ఉన్న హార్స్‌లీహిల్స్ చక్కని వేసవి విడిది. వేసవి కాలంలో మండే ఎండలలో సైతం హార్స్‌లీ హిల్స్‌లో ఎంతో చల్లగా ఉంటుంది” ఈ జిల్లాలో ఇంకా నారాయణవరం, కైలాస కోన, తలకోన, పెరుమాళ్ళపల్లి కూడా చూడదగిన ప్రదేశాలు.
(మిగిలినది తరువాత సంచికలో .........)

**2553-వి.లక్ష్మి సౌజన్య, 10వ తరగతి**





## కారులో తమాషా



రాత్రి 12 గం॥లు సమయం. రాము కారులో ప్రయాణిస్తున్నాడు. హఠాత్తుగా కారు ఆగిపోయింది. ఎందుకు ఆగిపోయిందని దిగి కారును పరిశీలించాడు. అతనికి ఏమీ అర్థం కాలేదు. కారుకు తాళం వేసి ముందుకు నడవసాగాడు. ఆ చీకట్లో ఎన్నో శబ్దాలు విని భయపడ్డాడు. ఆ రోడ్లో వచ్చే ఎన్నో వాహనాలను ఆపటానికి ప్రయత్నించాడు. కానీ ఏ ఒక్కరు తమ వాహనాలను ఆపలేదు. అలా ముందుకు నడుస్తూ ఉన్నాడు. ఇంతలో ఒక కారు చిన్నగా రావడం చూసి, ఆ కారు తలుపులు తీసుకొని ఎక్కి కూర్చున్నాడు. కారులో ఎవరు లేరు. కాని కారు ముందుకు వెళ్తుంది. రాముకి భయం వేసింది. అలాగే కదలకుండా కారులో కూర్చున్నాడు. కొంతదూరం ప్రయాణించాక, కారు ఆగింది. కారు దిగి కలయ చూశాడు. దగ్గరలో ఒక చిన్న బంకు కనిపించింది.

అక్కడ ఒక మనిషి కూర్చొని ఉన్నాడు. వెంటనే రాము బంకు దగ్గర కూర్చున్న వ్యక్తి దగ్గరకు పరిగెత్తుకొని వెళ్ళి, సార్ ..... సార్ ...... మీరు ...... మీ ..... రు ......... మనిషేనా, ...... అని నసుగుతు అడిగాడు.

ఆ వ్యక్తి రొప్పుతూ నీకు నేను ఎలా కనిపిస్తున్నానయ్యా! అని గట్టిగా అడగడంతో రాము, సార్ ఇలా అడిగానని ఏమీ అనుకోవద్దు. ఎందుకంటే నేను చాలా దూరం నుంచి ఈ కారులో ప్రయాణం చేశాను. ఒక దెయ్యం కారులో ఉంది. డ్రైవర్ లేకుండానే కారు కదులుతుందని, కంగారుగా జరిగిందంతా వివరించాడు రాము. ఈ మాటలు విన్న వ్యక్తి కోపంతో రాముపై విరుచుకు పడి. "ఓరే బడుద్దాయ్". నా కారు చెడిపోయిందని, నేను వెనుక నుండి కారు నెట్టుకొస్తుంటే నువ్వు కారులో దర్జాగా కూర్చుంటావా! నా చేతిలో చచ్చావురా! అని ఆ వ్యక్తి రాముని కొట్టబోతాడు. వెంటనే రాము నన్ను పిలవచ్చు కదా అని అడుగగా నా కారు తలుపును వేసుకోగానే బయట ఉండే వారి మాటలు, శబ్దాలు వినిపించవు. నిన్ను పిలవడానికి ఎంతో ప్రయత్నించి విఫలం అయ్యాను. పైగా చీకటి. నేను నీకు కనిపించలేదు. ఇంక ఏమి చేయలేక. నా కారును నేనే తోసుకుంటూ వచ్చాను. వెంటనే రాము ఆ వ్యక్తిని క్షమాపణ కోరాడు.

**1705-ఆర్.శ్రావణి, 10వ తరగతి**



## మనం కాపాడుకుందాం



రాజు, రవి, రాము మంచి మిత్రులు. వీళ్ళు ప్రతీసారి సెలవుల సమయంలో విజ్ఞానాన్ని పెంపొందించుకొనే స్థలాలకు వెళుతూ ఉంటారు. అలాగే ఈసారి తమ ఊరి దగ్గరిలోని జంతుప్రదర్శనశాలను చూడటానికి వెళ్ళారు. అక్కడి జంతువులను, పక్షులను పరిశీలిస్తే వాటి సంరక్షణా బాధ్యతలను ప్రభుత్వం వారు బాగా చేపడుతున్నట్లు అనిపించింది. అక్కడ, వాటికి సంబంధించిన ట్రైనర్‌లు, ఆహారపు అలవాట్ల గురించి, ఏ సమయంలో వేటిని వాటికి ఇవ్వాలో అన్ని వివరించే రక్షకులు ఉన్నారు.

మనము ఎప్పుడు సినిమాల్లోనూ, టి.విల్లోనూ చూసే జంతువులను, పక్షులను ఇక్కడ దగ్గరగా చూడవచ్చు.

రాజా, రవి, రాము, నడుస్తూ వాటిని చూస్తూ ఈ విధంగా మాట్లాడుకుంటున్నారు.

రాజా: మిత్రులారా! అన్ని రకాల జంతువులను, పక్షులను చూస్తున్నాము. కానీ చిన్నప్పుడు మన ఇంటిదగ్గర, చెట్ల మీద వాలే చిన్న చిన్న పక్షులు కనిపించడం లేదు. మీరు గమనించారా?



రవి: రాజా! అవి నల్లగా ఉంటాయి. కాకుల గురించేనా నువ్వు మాట్లాడేది.

రాజా: కాదు రవి అవి చాలా చిన్న పక్షులు.

రాము: రాజా, రవి గోధుమ రంగులో ఉండి, సన్నని ముక్కు ఉండే పక్షుల గురించేనా! నీవు చెప్పేది.

రాజా, రవి: ఆ......... ఆ........ అవే.

రాము: వాటిని "పిచ్చుకలు" అంటారు. ఆ పక్షులు ఇప్పుడు చాలావరకు అంతరించిపోయాయి. అవి మన ఇళ్లల్లో అటకల పైన, చెట్ల మీద గూళ్ళు కట్టుకొని, ఎంతో సవ్వడి చేస్తు ఉండేవి.

రాజా: ఎందుకు రాము అవి మనకు ఇప్పుడు కనిపించటం లేదూ?

రాము: చెట్లను నరికి వేయడం వలన, అవి గూళ్ళు నిర్మించుకొని జీవించటానికి వీలు లేకుండా పోయింది. అంతేగాకుండా చెరువులను పూడ్చి వేస్తున్నారు. నూతులను కప్పివేస్తున్నారు. త్రాగడానికి నీరూ దొరకడం లేదు. పైగా ఎండ వేడికి తట్టుకోలేక చనిపోతున్నాయి.

రవి: అంటే చెట్లు లేకపోవడం వలన అవి మాయమైపోతున్నాయా?

రాము: అవును రవి. ఇదివరకు ఇంటి పెరట్లో జామ చెట్లు, మామిడి, సీతాఫలం, సపోటా పండ్లు, పూలమొక్కలు ఉండేవి. ఈ పక్షులు హాయిగా తిని తిరిగేవి. ఇప్పుడు అటువంటి చెట్లు లేవు. అంతేకాదు గాలిలో హాయిగా ఎగరుదామంటే ఈ సెల్‌ఫోన్ టవర్లు, టి.వి.టవర్లు అడ్డంగా అడుగడుగున ఉంటున్నాయి.

ఆ సెల్‌టవర్స్ నుండి విడుదలయ్యే రేడియేషన్(తరంగాల) ప్రభావం వలన వాటి ఆరోగ్యం దెబ్బతిని చనిపోతున్నాయి.

రాజా: టెలిఫోన్ టవర్స్ వలన ఈ పక్షుల జాతి మొత్తం నశిస్తుంది. ఇదివరకు చిలుకలు, గోరువంకలు,పిచ్చుకలు ఇంకా ఎన్నో రకాల పక్షులు మనకు కనిపిస్తూ ఉండేవి. అవి ఎలక్ట్రిక్ తీగల మీద వాలి చచ్చిపోతున్నాయి. రోజూ ఎన్ని కాకులు, చిలుకలూ, గోరింకలు అలా చస్తున్నాయో! మీకు తెలుసా?

రవి: ఈ విధంగా కొనసాగితే మనం పక్షులను చిత్రాల రూపంలో చూడవలసి వస్తుందేమో కదా!

రాము: నీవు చెప్పింది నిజమే! వాటి కోసం పక్షులను రక్షించే కేంద్రాలను ఏర్పరచుకోవాలి.

రవి: ఇంకా ఎలా కాపాడుకోవాలి ఈ పక్షులను?

రాజా, రాము : ముందుగా మనం మన పెద్దలతో మాట్లాడి అంతరించిపోతున్న పక్షులను కాపాడాలి, తరువాత పర్యావరణం కాలుష్యం అవ్వకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలి. పక్షులను రక్షించే కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా, జాగ్రత్తగా ఆ పక్షులను మనమే కాపాడుకుందాం!

**1746-జె.సాయి జ్ఞానేశ్వర్, 10వ తరగతి**





# గులాబీ



**3578-జి.మనోజ్ వంశీ రెడ్డి, 6వ తరగతి**

గులాబీ ఓ గులాబీ
చూడటానికి అందమైనది
రకరకాల రంగుల్లో ఉంటుందది
ముళ్ళ మధ్య దాగినది
సువాసనతో పరిమళింపచేయునది.
నెహ్రూ గారికి ప్రియమైనది
అందుకే పూలకే రాణీ అది.





# కోపం తగదు



విఖ్యాత్, హర్ష చిన్నతనం నుండి మంచి స్నేహితులు. వీరిద్దరు చదువులో ఒకరికొకరు సహాయం చేసుకుంటూ ఎప్పుడు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు అయ్యేవారు. ఆ తరగతిలోనే అనిల్ అనే విద్యార్థి కూడా ఉన్నాడు. హర్ష, అనిల్ సఖ్యతగా ఉండేవారు కాదు. ఒకరోజు అందరూ ఆడుతుండగా పొరపాటున అనిల్ కాలు తగిలి హర్ష పడిపోతాడు. హర్షకి అంతకముందే అనిల్‌పై కోపం ఉన్నందు వలన కావాలనే అనిల్ పడేసాడని ఊహించుకొని అనిల్‌ను తిడతాడు. అదే విధంగా మరోసారి విఖ్యాత్ హర్ష బ్యాగ్‌లో నుంచి పుస్తకము తీసుకుంటాడు. మొదటి నుంచి ఇద్దరికి ఒకరి బ్యాగ్‌లో ఒకరు చెప్పుకోకుండా పుస్తకాలు తీసుకునే అలవాటు ఉంది. విఖ్యాత్ తీసుకున్న పుస్తకము హర్షకి కూడా అవసరమై బ్యాగ్‌లో వెతుకుతుండగా అంతలో విఖ్యాత్ పుస్తకము ఇస్తాడు. విఖ్యాత్ చెప్పకుండా పుస్తకము తీసుకున్నందుకు హర్ష, విఖ్యాత్‌ను కోపంతో గట్టిగా అరుస్తాడు. దీనితో విఖ్యాత్ ఎంతో బాధపడి, ఎంత దగ్గరి స్నేహితుడైన చెప్పకుండా పుస్తకాలు తీసుకోవడం తనదే తప్పని తన స్నేహితుడైన హర్షని క్షమాపణ కోరతాడు. అయినా హర్ష మాత్రం తన కోపాన్ని తగ్గించుకోకుండా హర్షతో మాట్లడటం మానివేస్తాడు. జరిగిన విషయాన్నే పదే పదే ఆలోచించుకుంటూ సమయాన్ని ఏకాగ్రతను వృథా చేసుకోవడంతో, పరీక్షల్లో మంచి మార్కులను పొందలేకపోతాడు. మంచి మార్కులు పొందలేకపోవుటకు కారణం తన తీవ్రమైన కోపంతో కూడిన ప్రవర్తనేనని పశ్చాత్తాపం చెందుతాడు.

మనిషికి కోపం అత్యంత ప్రమాదకరమైనది. కోపం మానవునికి శత్రువు. కోపం ప్రశాంతతను దెబ్బతీస్తుంది. తోటివారిని ప్రశాంతంగా ఉండనీయదు. విచక్షణా జ్ఞానం క్రమంగా తొలగిపోతుంది. ఆప్తులు, స్నేహితులు దూరమౌతారు. సంప్రదాయాలు తొలగిపోతాయి. సంస్కారం చెడిపోతుంది. ప్రేమాభిమానాలకు దూరమౌతారు. అనారోగ్య సమస్యలు ఎదురౌతాయి. కోపం వల్ల ఎన్నో దుర్గుణాలు కూడా కలుగుతాయి. అందువల్ల మనం సుఖమయ జీవితాన్ని కోల్పోతాము. అందుకే నాతోటి స్నేహితుల్లారా కోపం ఉండవచ్చు కానీ, మితిమీరిన కోపం పనికిరాదు. కాబట్టి తొందరపడి ఎవరిపై కోపం తెచ్చుకోకుండ జాగ్రత్తగా ఉండండి.

**1804-ఎస్.సాయి సుత, 10వ తరగతి**



# SCHOOL LIFE



- Ch. Ajay Babu,
VIII Orchids,
Adm.No. 2496



Most irritating moments
- Morning alarm

Most difficult task
- to find socks

Most beautiful journey
- to my school in my school bus

Happiest moments
- lunch break

Most enjoyable moments
- meeting friends

Most shocking news
- Test in the first period

Most wonderful news
- Exams are postponed.

## Newspaper



- K. Trisha,
VII Orchids,
Adm.No. 2857

Hi! Newspaper, you give us a lot of knowledge, not only from our country but around the world. Your lines and paragraphs are dedicated to lot of topics. You bring sensational information. You inform us about politics, sports, science and technology. Yes, reading newspaper is one of the best habits. So friends, be aware of the things happening around the world. Form a habit of reading newspaper to update yourself.

# Fun corner



- P. Ajay, VIII Orchids,
Adm.No. 1904

1.In a biology practical exam, examiner showed legs of bird and asked:
Examiner: Tell the bird's name.
Student: I don't know.
Examiner: You have failed. What's your name?
Student: You see my legs and tell me.

2. Son: Dad, You said that we are created by God. But Mom said that we have evolved from monkeys. Which is true?
Dad: I told you about my side of the family and she told about her side of the family.

# National Jokes

| | | |
|---|---|---|
| 1) National sister | : | Mamata Banerjee |
| 2) National bachelor | : | Rahul Gandhi |
| 3) National mom | : | Sonia Gandhi |
| 4) National book | : | Face book |
| 5) National bank | : | Swiss Bank |
| 6) National God | : | Sachin Tendulkar |
| 7) National show | : | Comedy nights with Kapil |
| 8) National time pass | : | Whats app |



Eight Lovely Logics

1) Make peace with your past so it doesn't spoil your present.
2) What others think of you is none of your business.
3) Time heals almost everything, give the time, some time.
4) No one is the reason of your happiness except you yourself.
5) Don't compare your life with others, your have no idea what their journey is all about.
6) Stop thinking too much, it's alright not to know all the answers.
7) Smile, you don't own all the problems in the world.
8) No one observes your pain. But everyone observes your mistakes.

- M. Sanjana, VII
Orchids, Adm.No. 2114



# Life



Life is an opportunity, benefit from it.
Life is  beautiful, admire it.
Life is a dream, realize it.
Life is a challenge, face it.
Life is a duty, complete it.
Life is a game, play it.
Life is a promise, fulfil it.
Life is sorrow, overcome it.
Life is a song, sing it.
Life is a struggle, accept it.
Life is a tragedy, confront it.
Life is an adventrue, dare it.
Life is  luck, make it.
Life is so precious, don't waste it
Life is life, fight for it, enjoy  it,
smile for it ……….

**- Aryan Kumar Shaw,**
**VII Tulips, Adm. No.3403**



# A Teacher

Teacher is like a lamp.
Who gives us light of knowledge
Teacher is like a flower
Who gives us the fragrance
of education
Teacher is like a pillar
Who supports the building of progress
Teacher is like a garden
Who cultivates good qualities
in the students
Teacher is the sky
Who has endless love for students
Teacher is like a mother
Who loves all her children equally
Teacher is like a god
Who gives us new life
Oh! Teacher is great.

**- A. Nitya Sree,**
**VII Tulips,**
**Adm. No.3064**



## 10 Ways to Improve Your Personality

1) Be a better listener
2) Read more and develop your interests
3) Be a good conversationalist
4) Have an opinion
5) Meet new people
6) Be yourself
7) Have a positive outlook and attitude
8) Be fun and have a sense of humour.
9) Be sportive and supportive.
10) Respect integrity.



**- M.M. Sai Ruchitha,**
**VII Tulips, 2619**



# Jokes

Teacher – Raj, tell me the name of prime minister of our country.
Raj – I don't know teacher.
Teacher – At what speed does your father drive the bike?
Raj – I don't know teacher.
Teacher – What does a hen lay?
Raj – I don't know teacher
Teacher- Find out the answers for all these questions and tell me tomorrow
Raj (at Home)– Who is our Prime Minister?
Mom – Narendra Modi
Raj – Brother, What does a hen lay?
Brother – A hen lays eggs.
Raj – Dad, at what speed do you drive your bike?
Dad – At 80 kmph
(Next Day)
Teacher – What is your answer?
Raj – Narendra Modi lays eggs at 80 kmph

***

Teacher – Students, write an essay on "Cricket Match"
All were busy in writing except Tom.
Teacher – Tom, why are your not writing?
Tom – Teacher, I wrote.
Teacher – What did you write?
Tom – Match is stopped due to rain.



**- Aryan Kumar Shaw,**
**VII Tulips,**
**Adm. No. 3403**



# Indian Railways



Indian Railways was first started in India in the year 1853. The first train was from Mumbai to Thane. Indian Railways is a state owned enterprise and is operated by the Government of India through the Ministry of Railways. It is one of the world's largest rail networks comprising 71,000 miles of track and 7,172 stations. In 2014-2015, the Indian Railways had a revenue of Rs 1673.50 Billion. In 1951, the various railways were nationalised as one unit and the Indian Railways became one of the largest networks of the world. Its operations cover 29 states and 7 Union territories and also provide limited international services to Nepal, Bangladesh and Pakistan.

**- K. Neeraj Sai Sourya,**
**X Daffodils, Adm.No.2504**




1) How many boards could the Mongols board if the Mongol border got bored
2) Send toast to ten tense stout saints' ten tall tents.
3) Good blood, bad blood
4) An Ape hates grape cakes

**- A. Vishnu Vardhan,**
**VII Tulips Adm.No. 2360**



# Sri Alluri Seetarama Raju



Sri Alluri Seetarama Raju is a brave son of India, who laid down his life to free mother India from the oppression of the British. He was born on 4th July, 1897 in Mogallu village located near Bhimavaram in the West Godavari district. He belonged to a Telugu Kshatriya family. Alluri Venkata Rama Raju, Suryanarayanama were his parents. While pursuing his studies at Kakinada. Sri Alluri Sitarama Raju came in contact with a notable freedom fighter, Sri Madduri Annapurnayya and Rallapalli Atchuta Ramayya, a scholar of high repute. For his further studies he went to Visakhapatnam at the age of 15. Though he didn't have interest in studies, he was very keen to know more about the political condition of India at that time.

In 1857, during the first war of Independence, thousand of tribals of Gond land laid down their lives for their country. Sri Alluri Seetarama Raju went deep into the forests of Gond land to meet the tribals and inspire them to fight for India's Independence.

Soon, he was ready to attack the enemy with his army. On 22nd August, 1922 his tribal army initiated their struggle by raiding three police stations - Chintapalli Police Station, Krishnadevi Peta police station and Raja Vommangi police station on three consecutive days. In these raids they captured a huge number of guns, bayonets, cartridges and swords. They even freed a revolutionary, Veerayya Dora from jail.

The British Army was alerted by his actions and platoons of police and Army were ordered to arrest Sri Alluri Seeta Rama Raju. He again attacked the British Army at Peddavalasa and defeated them, as a result of which they had to bear heavy casualties and finally retreated from battle.

From that day onwards there was a regular war between Raju and the Brit-ishers. Raju came out triumphant in all battles. He terriorized the British army for nearly two years (1922 to 1924) and was the de facto ruler of the vast area. The Britishers were keen to kill him and deployed battalions of army and other forces. He was killed by Britishers on one fateful day.



In 1986, the postal department is-sued a 50 paise multicolored stamp in memory of freedom fighter Sri Alluri Seeta Rama Raju.

We should keep the memory of Sri Al-luri Seeta Rama Raju burning bright in our hearts - "Jai Hind".



**- P. Sahith Reddy,**
**VII Irises,**
**Adm.No. 3579**





# PuzzleOut

1) Who is the shivering author?
A: Shakespeare
2) Who is the quickest author?
A: Jonathan Swift
3) Who is the childish author?
A: Leo Tolstoy
4) Who is the richest author?
A: Goldsmith
5) Who is the stylish author?
A: James Jeans
6) Who is the expensive author?
A: Pearl S. Buck
7) Who is the cheerful author?
A: Samuel Smiles
8) Who is the coldest author?
A: Robert Frost
9) Who is the sporting author?
A: James Hadley Chase
10) Who is the thirsty author?
A: Brooks

**- G. Kousthubha,**
**VIII Irises, Adm.No. 3340**





# Books



Life without books is like a soul without a body, which is useless. People have their own hobbies and one of the hobbies is to read books. Reading books improves our knowledge, creativity, imagination, writing and reading skills etc., People who read books know the value of books. Books are more precious than gold. We should never underestimate the power, and the value of books.

**- Ch. Sri Lakshmi,**
**VII Irises,**
**Adm. No. 2095**

# Our Prayer

*May my mind be always given to the spirit of enquiry*
*and learning;*
*I'll never let my eye of reason be blinded*
*by dry and dead habit and superstitions;*
*I do not let my mind be subject to narrow and ugly prejudices*
*of class, caste, creed, religion and nationality;*
*I love my country and strive to realize the ideal of being*
*a world-citizen;*
*I always act toward others, as I desire them to act toward me;*
*I do nothing that will bring discredit*
*on myself, my teachers or my fellow pupils.*
*May my mind be without fear and my head always held high;*
*I will strive at all times to keep my school a lovely and*
*happy place,*
*so that all of us may be proud of it.*
*This is my solemn pledge and soul's prayer!*

THE HOLISTIC SPIRIT OF SAIBABA CENTRAL SCHOOL .... MAKES WINNERS IN LIFE!!

## MASTERING ENGLISH

- Spoken English compulsory in school from 1st standard
- Reading a book every 15 days from 5th Class onwards
- Many Creative writing tasks given – poems, essays and stories
- Compulsory public speaking in class and assembly
- Hundreds of exercises in English Grammar
- Appreciation of literature through real comprehension
- Mastering advanced vocabulary in English through sentence making with each word

## MASTERING SCIENCES, SOCIAL AND MATHS

- Conceptual teaching with real life connection in sciences, social sciences and maths
- Summary writing in all topics in all subjects
- Reading textbook and writing answers to questions based on every paragraph from each chapter as revision
- Projects and model making in sciences and social sciences
- Hundreds of exercises in speed maths with monthly tests
- Advanced problem solving in Maths , Physics and Chemistry

## PERSONALITY DEVELOPMENT

- Value education classes through reading and discussion
- Active singing, drama and dance clubs
- Ethics club to develop ethical values
- Adventure trips and field trips
- Active games
- Green brigade for environmental awareness
- Inspiring , motivating and caring for each child through real counselling and monitoring and inculcating self discipline with love

## MASTERING OTHER LANGUAGES

- Deep appreciation of Telugu literature, practice in writing and mastering advanced vocabulary through making sentences
- Easy learning of Hindi through continuous practice by using the language in spoken and written form and getting corrected.